




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 353 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శనివారం జులై 19 2025


## విద్యుత్ తయారీ సంస్థలు గ్రీన్ హైడ్రోజన్ పై దృష్టి సారించాలి

- తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం ఉత్పత్తి చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో సీఎం చంద్రబాబునాయుడు పిలుపు
- రెండు హరిత ఇంధనం తయారీ కంపెనీలతో ఎంవోయూ




3

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

ఏపీలో పరిశోధనలు చేయండి -పెట్టుబడులు పెట్టండి-తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి

రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ -గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సదస్సులో ఇంధన రంగానికి చెందిన సీఈఓలు, ఎండీలతో సీఎం ముఖాముఖి

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు

అక్షర విజేత అమరావతి,:

హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..” గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది.




3



## మామిడి రైతులకు చంద్రబాబు తీపి కబురు

-ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు
-మార్కెటింగ్ సమస్యలతో సతమవుతున్న మామిడి రైతులకు ఊరట
-నిధులను తోతాపురి మామిడి కొనుగోళ్లకు ఉపయోగించనున్న వైనం

చిత్తూరు జిల్లా మామిడి రైతులకు శుభవార్త! ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మామిడి రైతుల కోసం రూ. 260 కోట్ల నిధులను విడుదల చేసింది. మార్కెటింగ్ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగించనుంది. ఈ నిధులను తోతాపురి మామిడి కొనుగోలు కోసం వినియోగిస్తారు. రోజుకు రూ.4 సబ్సిడీతో 6.5 లక్షల టన్నుల మామిడిని కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సబ్సిడీ మొత్తం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. రైతులు తమ ఖాతాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరుతోంది. ఈ రూ.260 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) విధానం కింద పూర్తి సహాయం అందించాలని కేంద్రాన్ని కోరినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ చేసిన విజ్ఞప్తి మేరకు, కొనుగోళ్లు ఆగస్టు వరకు కొనసాగనున్నాయి. ప్రాసెసర్లు మామిడికి కిలోకు రూ.8 నుంచి రూ.12 చొప్పున మద్దతు ధర ఇవ్వాలని కూడా ప్రభుత్వం కోరింది

## కేసీఆర్ శాపగ్రస్తుడు..

## 2034 వరకు ఈ పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రి

“మరో పదేళ్లు ఈ పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటాడు. తెలంగాణలో ఈరోజు అందరూ బాగుపడుతుంటే ఇక మమ్మల్ని ఎవరు అడుగుతారని కేసీఆర్ దుఃఖపడుతున్నాడు. కానీ కేసీఆర్ శాపగ్రస్తుడు. నీ దుఃఖం పదేళ్ల వరకు అలాగే ఉంటుంది. ఆ దుఃఖం పెరిగి పెద్దదై.. భూతమై నిన్ను కబలిస్తుంది తప్ప నీకు విముక్తి లేదు కేసీఆర్, నీ కళ్ల ముందే తెలంగాణ అభ్యివృద్ధి చెందుతుంది. ఆ బాధ్యత మేం తీసుకుంటాం” అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే, ఆయన ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పదేళ్ల హయాంలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయకుండా, ఇప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే దుఃఖం వస్తోందని కేసీఆర్ అనడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పాలమూరు పచ్చగా మారుతుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తోందని చురక అంటించారు. పాలమూరు అంటే కేసీఆర్‌కు చిన్నచూపు అని, అయినప్పటికీ ఆయనకు మద్దతిస్తున్న ఈ జిల్లా నేతలు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టులను పక్కన పెట్టారని ఆరోపించారు. కానీ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం మాత్రం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అది కూడా 2019లో కడితే 2023లో కూలిపోయిందని విమర్శించారు. 1994 నుంచి పదేళ్లు తెలుగుదేశం అధికారంలో ఉందని, 2004 నుంచి పదేళ్లు కాంగ్రెస్, 2014 నుంచి 2023 డిసెంబరు వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు



చేశారు. అయితే, 2034 వరకు పాలమూరు బిడ్డ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. దీనిని కేసీఆర్ తన గుండెల మీద రాసుకోవాలని పేర్కొన్నారు.

## మార్కెట్ ధరల పర్యవేక్షణపై నాదెండ్ల ఆధ్వర్యంలో మంత్రుల బృందం సమావేశం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో నిత్యావసర వస్తువుల మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశం జరిగింది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలపై రోజువారీ సమీక్ష, ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రత్యేక చర్యలు, వరిపై మార్కెట్ రుసుమును 2 శాతం నుంచి 1 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై చర్చించారు. అలాగే, టమాటా ఉత్పత్తిపై అంచనాల ఆధారంగా ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని, సిబ్బంది కొరత నివారణకు ఇతర శాఖల నుంచి అర్హులైన ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి నియమించాలని సూచించారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో తూనికలు కొలతల శాఖ, ఫుడ్ సేఫ్టీ విభాగం సంయుక్తంగా ఆహార నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సన్న రకం ధాన్యం సాగుపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిసిన షేక్ కరీముల్లా..







అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన షేక్ కరీముల్లా ( టీడీపీ కరీముల్లా ) మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన కరీముల్లా ని ప్రత్తిపాటి పుల్లారావు మరియు వివిధ హెూదాల్లోని నాయకులు సత్కరించి అభినందించారు, కరీముల్లా మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని తెలిపారు...ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, గుర్రం నాగపూర్ణాచంద్రరావు , కందుల రమణ , మద్దిరాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు...

## జీసీసీ సొసైటీ కార్యాలయంలో డ్రైవర్లు గా విధులు నిర్వహిస్తున్న డైలీ వేజి డ్రైవర్ల వారి ఈపీఎఫ్ జిసిసి అకౌంట్ ఖాతాలోనే జమ కావాలి



అక్షర విజేత అరకులోయ.
వీసీ ఎండి జీసీసీ వారి 88/2023 ప్రోసిడింగ్ ఆర్డర్ ప్రకారం ఈపీఎఫ్ వాటాను జీసిసి కార్యాలయం తమ అకౌంట్ ద్వారా జమ చేయాలని డైలీ వేజ్ డ్రైవర్లు శుక్రవారం నిరసన తెలిపారు. గత15 సంవత్సరాల నుంచి జీసిసి సొసైటీ పాయింట్ వాహనాలలో డ్రైవర్లగా విధులు నిర్వహిస్తున్న డైలీ వేజ్ డ్రైవర్లు ఈపీఎఫ్ వాటాలు జిసి వీసీ అకౌంట్లలలో జమ చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. అలా కాకుండా గిరిజన సొసైటీ కార్యాలయం ద్వారా వారి అకౌంట్లోకి ఈపీఎఫ్ జమ చేయాలని శుక్రవారం డైలీ వేజ్ డ్రైవర్లు మొద్దు, నూకరాజు రమేష్ ఒక్క రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు

# మాజీ మంత్రి రజిని అవినీతి లెక్కలు మొత్తం తేలుస్తాం

## అభివృద్ధి అంటే ఏమిటో ప్రత్తిపాటి ని చూసి నేర్చుకోవాలని హితవు పలికిన టీడీపీ నేతలు



అక్షర విజేత చిలకలూరిపేట
నమ్మి ఓట్లేసిన పాపానికి నియోజకవర్గ ప్రజలను నిలువునా ముంచేసి,కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి, నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి గుంటూరుకు పారిపోయి, అక్కడి ప్రజల తిరస్కరణకు గుర్తై,మరోసారి చిలకలూరిపేట ప్రజలను మోసం చేయడానికి వచ్చిన మాజీ మంత్రి విడదల రజినిని నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలియజేశారు. బాబు షూరిటీ మోసం గారంటీ అనే పేరు ఒకటి పెట్టుకుని, తన పార్టీ నేతలు కూడా ఈ నియోజకవర్గంలో తనను ఆదరించడంలేదన్న అక్కసును వెళ్లగక్కడానికి ఒక సభను ఏర్పాటు చేసి నలుగురు నాయకులను పిలిచి,మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై అవాకులు, చవాకులు పేలితే ప్రజలు విడదల రజినిని మరింత అసహ్యించుకుంటారని పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ 2016 లో మంజూరైన బైపాస్ రహదారిని నేనే తెచ్చాను అని రజిని ఎలా చెప్పుకుంటారని, బైపాస్ రోడ్డు మంజూరు అయ్యే సమయానికి శ్రీమతి విడదల రజిని భారత దేశంలోనే లేరని తెలిపారుపట్టణంలో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి పరిస్థితి పై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులు భరించేలా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఒప్పించి ప్రత్తిపాటి పుల్లారావు బైపాస్ రోడ్డును తీసుకువస్తే, నిన్నటి సభలో నా హయాంలో బై పాస్ రోడ్డును తెచ్చాను అని రజిని చెప్పుకోవడం ఆత్మ ద్రోహం గా పార్టీ నేతలు అభివర్ణించారు.850 కోట్ల రూపాయల నిధులతో ప్రత్తిపాటి పుల్లారావు బైపాస్ రోడ్డును మంజూరు చేయిస్తే, సదరు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని మీ అవినీతి దాహంతో కాంట్రాక్టర్ వద్ద కోట్లు డిమాండ్ చేసి, జరిగే పనులు సంవత్సరం పాటు ఆగిపోయేలా చేసిన ఘనత మాత్రం రజినీకే దక్కుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే 2017 లో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయించే ప్రతిపాదనలు పంపి 2018 లో నిధుల కొరత ఉన్నప్పటికీ, నాబార్డ్ నిధులు 19.50 కోట్లతో 13.05.2018న ఏరియా ఆసుపత్రికి సంబంధించిన అన్ని అనుమతులు సాధించి 10.02.2019 న ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా శంఖు స్థాపన జరిపితే,100 పడకల ఆసుపత్రిని నేనే తీసుకువచ్చాను అని చెప్పుకోవడానికి మాజీ మంత్రి సిగ్గుపడాలి అని పార్టీ నేతలు తెలిపారు. టిడ్కో గృహాలు పుల్లారావు తీసుకువస్తే, అందులో టైల్స్ కాజేసిన ఘనత మీది, 100 పడకల ఆసుపత్రిని పుల్లారావు తీసుకువస్తే,మంత్రి అయిఉండి కూడా ప్రహరీ గోడ నిర్మించలేని ఘనత మీది, అమృత్ పథకం పుల్లారావు తీసుకువస్తే, దాని పేరు అడ్డం పెట్టుకుని గాంధీ పార్కు తాకట్టు పెట్టిన ఘనత మీది, బైపాస్ రోడ్డు తీసుకువస్తే, కాంట్రాక్టర్ వద్ద కోట్ల రూపాయలు డిమాండ్ చేసిన ఘనత మీది అని, మీ హయాంలో మీరు స్వంతంగా ఆలోచించి ఈ చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఒక్క ప్రతిపాదన ఏది పేపర్ మీద పెట్టి సాధించుకుని తీసుకువచ్చారో దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు.4500 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మీ దృష్టిలో మూర?త్వంగా కనబడితే అది మీ దౌర్భాగ్యం అని, ఆకాశం మీద ఉమ్మితే అది మీమీదే పడుతుందన్న సత్యాన్ని గ్రహించి మెలగాలని నేతలు హెచ్చరించారు. మీ అవినీతి బాగోతాలలో ఇప్పటివరకూ బయట పెట్టింది కేవలం ట్రెయిలర్ మాత్రమే అని, మొత్తం సినిమా ఇక ముందు చూస్తారని , మాజీ మంత్రి విడదల రజిని అవినీతి లెక్కలన్నీ బయటకు తీస్తామని, చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించక తప్పదని నేతలు తెలిపారు. పాత్రికేయ సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్ మోహన్, కందుల రమణ,కొత్త కోటేశ్వరరావు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, గంగా శ్రీనివాసరావు,సమద్ ఖాన్, బేరింగ్ మౌలాలి, మురకొండ మల్లిబాబు,అజహరుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# దూర విద్యా కేంద్రం పోస్టర్ ఆవిష్కరణ

**దూరవిద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు - రాష్ట్ర కో-ఆర్డినేటర్ పి. రవీంద్రనాథ్**



అక్షర విజేత చిలకలూరిపేట
వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన వారికి దూరవిద్య ఒక వరమని రాష్ట్ర కో-ఆర్డినేటర్ పి. రవీంద్రనాథ్ అన్నారు. చిలకలూరిపేట లోని మండల విద్యాశాఖాధికారి (%వీజూ%) కార్యాలయంలో శుక్రవారం దూరవిద్య అడ్మిషన్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి-2 వి.వి.ఎస్. రత్నకళ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, రవీంద్రనాథ్ మాట్లాడుతూ దూరవిద్య ద్వారా విద్యార్థులు పొందే సర్టిఫికేట్లకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెగ్యులర్ విద్యార్థులతో సమానమైన గుర్తింపు ఇస్తాయని తెలిపారు.జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.ఎ. హుస్సేన్ మాట్లాడుతూ, పదవ తరగతిలో చేరేందుకు ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. చదవడం, రాయడంతో పాటు ఏదో ఒక తరగతి టీసీ, పుట్టిన తేదీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది సువర్ణ అవకాశం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా చదువుకున్న వారికి ఇచ్చే ధ్రువపత్రా లకు బోర్డు పరీక్షలతో సమాన విలువ ఉంటుంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు నేరుగా జేఈఈ, నీట్ వంటి పరీక్షలు రాసేం దుకు అనుమతి ఉంది. డిగ్రీ తదితర కోర్సులు జాయిన్ అవ్వచ్చు అని ఆయన తెలిపారు. వీరితో పాటు బి. ఆర్. ఐ. జి.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, యడ్లపాడు మండల విద్యాధికారిణి-2 అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డ ప్రవాహంతో యువకుడు గల్లంతు రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం



అక్షర విజేత అరకులోయ
అరకులోయ మండలం చొంపి గ్రామానికి చెందిన కొర్ర.సుధాకర్ %ం/శీ% అప్పలస్వామి వయసు 30 ఈనెల 16 తారీఖున గడ్డ ప్రవాహంలో గల్లంతయ్యాడు. చోంపి గ్రామము నుండి అరకులోయ తన నిత్యవసర సరుకుల కోసం బయలుదేరి వచ్చాడు. నిత్యవసర సరుకులు కొనుగోలు చేసిన తర్వాత సాయంకాలము 7 గంటల సమయంలో తిరిగి ప్రయాణము అయ్యాడు. ఇటీవల కురుస్తున్న వర్షం గడ్డలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. చొంపి గ్రామానికి వెళ్లే గడ్డ వరద ఉద్రిక్తత ఎక్కువగా ఉండడంతో చీకట్లో దారి కనిపించకపోవడంతో కాలుజారి గడ్డలో గల్లంతయ్యాడు.16వ తేదీన గల్లంతైన సుధాకర్ ఆచూకీ కోసం బంధువులు తల్లితండ్రులు వెతుకులాట ప్రారంభించారు.18వ తేదీన ఉదయం ఎండపల్లి వలస రైల్వే స్టేషన్ కూత వేటు దూరములో గడ్డ లో విగిత జీవిగా కనిపించాడు. మృతదేహాన్ని చూసిన బంధువులు తల్లితండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సుధాకర్ పైనే జీవన ఆధారమని తండ్రి మరణంతో భార్య పిల్లలు అనాథలయ్యారు. సుధాకర్ కూలి పని చేసి కుటుంబ పోషణ జరుగుతూ ఉండేదని చని పోయిన సుధాకర్ పిల్లలను భార్యను తక్షణమే ప్రభుత్వము ఆదుకోవాలని గిరిజన సంఘాలు, బంధువులు కోరుతున్నారు





# పట్టణంలో పైప్‌లైన్ లీకేజీ మరియు ఇంటర్ కనెక్షన్ పనుల పర్యవేక్షణ

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎనిమిదవ వార్డు పరిధిలో జరుగుతున్న పైప్‌లైన్ లీకేజీ పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఈరోజు పరిశీలించారు. పనుల పురోగతిని, వాటి నాణ్యతను ఆయన స్వయంగా తెలుసుకున్నారు.ఈ పర్యవేక్షణలో చైర్మన్ షేక్ రఫానితో పాటు 8వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మారకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు పాల్గొన్నారు.



నీటి సరఫరాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు లీకేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని చైర్మన్ అధికారులకు సూచించారు. వేగంగా, సమర్థవంతంగా పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించాలని ఆయన అన్నారు.

# పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా షేక్ కరీముల్లా నియామకం




అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా షేక్ కరీముల్లాను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.షేక్ కరీముల్లా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్నారు. సుదీర్ఘకాలంగా పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు, నిబద్ధతను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది. కరీముల్లా నియామకం పట్ల స్థానిక తెలుగుదేశం శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈయన నియామకంతో మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం.తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం.
గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్..గేమ్ ఛేంజర్**

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఏపీ నిర్దేశించుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 గిగావాట్ల సామర్ధ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేధ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలు పై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.




**గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు**

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్ధ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.



# కుప్పానికి కృష్ణా జలాలను అందిస్తున్న చంద్రబాబు అపర భగీరథుడు

అక్షరవిజేత, రామకుప్పం:
కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలో కృష్ణాజలాలను ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శుక్రవారం అయిన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రామకుప్పం పట్టణంలో విజయవంతంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రామకుప్పం 73వ బూత్ పరిధిలో ఇంటింటా ఓటర్లను కలిసి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ త్వరలో కుప్పం నియోజకవర్గం తో పాటు రామకుప్పం మండలానికి హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు రానున్నాయని చంద్రబాబు నాయుడు కుప్పం ప్రజానీకానికి ఇచ్చిన మాట ప్రకారం అపర భగీరథునీల ప్రయత్నం చేసి ప్రజలకు తాగు మరియు సాగునీరును అందించి కుప్పం నియోజకవర్గం ప్రజల మరియు రైతుల పాలిట చంద్రబాబు దేవుడుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అలివేలు శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ గంటల రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ మంజునాథ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి జయశంకర్, వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు దయ, తెలుగు యువత నాయకుడు అవినాష్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ గజేంద్ర, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గిరిదాస్, జిల్లా మైనార్టీ నేత సలాం, మైనార్టీ నేత ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

నారాయణఖే)
నారాయణఖేడ్ ఏరియా సిపిఎం పార్టీ నాయకత్వ క్లాసులు పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ప్రస్తుత రాజకీయ పరిస్థితులు పార్టీ విశిష్టత నిర్మాణం పై క్లాసులు నిర్వహించారు ఈ క్లాసులకు పార్టీ కార్యవర్గ సభ్యులు ఎం నర్సింలు అతిమేల మాణిక్యం హజరై బోధించడం జరిగింది. ఈ సందర్భంగా అతి మెల మాణిక్యం ఎం నర్సింలు మాట్లాడుతూ దేశంలో అధిక ధరలు పెంచి ప్రజలపై భారం వేస్తూ మత రాజకీయాలు చేస్తున్నారని వాటికి ప్రజలు దూరంగా ఉండాలని ఉన్నారు ప్రజల సంపాదన దోచుకొని బడా పెట్టుబడుదారులకు దారతత్వం చేస్తున్నారని అన్నారు విదేశాల్లో ములుగుతున్న నల్ల డబ్బులను దోచుకొచ్చి తెల్ల డబ్బు గా మార్చి ప్రతి భారత పౌరులకు వారి అకౌంట్లో 15 లక్షల చొప్పున వేస్తామని మోసం చేశారని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఉన్న ఉద్యోగాలు కూడా ఊడదీశారని అన్నారు దేశం మొత్తం దోసుకుంటున్న వారి భరతం పట్టేందుకు ప్రజలు ఉద్యమాలు చేయాలని గతంలో తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగించి భూములు పేదలకు పంచిన పరిస్థితి ఉందని ఇప్పుడు అదే పరిస్థితి కోసం ఉద్యమాలు చేయాలని అన్నారు కేరళ మాదిరిగా మూడు గ్రామాల చొప్పున అన్ని సదుపాయాలు కలిగిన ప్రభుత్వ ఆసుపత్రి లను దేశంలో నిర్మించాలని అన్నారు దేశంలో విద్యా మొత్తం అంగట్లో సరుకుగా మారిందని డబ్బులున్నోడే చదువుకోవాల్సిన రోజులు వచ్చాయని ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యా సంస్థలకే కొమ్ము కాస్తున్నారని దీనితో ప్రజలు వాళ్ళ పిల్లల్ని చదివించాలంటే ఆత్మహత్యలు చేసుకుంటున్నా పరిస్థితులు నెలకొన్నాయి అందరికీ విద్య అందే విధంగా కామన్ విద్యా విధానం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు నారాయణఖేడ్ లాంటి ప్రాంతాల్లో కంపెనీలు లేక లక్షలాది మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారి పట్టణాల బాట పట్టారన్నారు నారాయణఖేడ్ ప్రాంతం లాంటి ప్రాంతంలఅభివృద్ధి కావాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల కోసం యువకులు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా చేస్తున్న పోరాటాలు చూసి ప్రజలు ఎర్రజెండా వస్తే బతుకులు మారుతాయి కొన్ని దేశాలలో ఎర్రజెండా ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్నారని దొంగ రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవని వాటిని చర్మ గీతం పాడడం అతి త్వరలో ఉందని దొంగ రాజకీయాలు మత రాజకీయాలు చేస్తున్న వారిని తరిమికొట్టేందుకు ప్రజలు ఆలోచిస్తున్నారని అలాంటి చైతన్యం రావాలని ఎర్రజెండా ఎదురు చూస్తుందని అన్నారు రాబోయే రోజుల్లో ప్రజలు కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు సతిష్ మైపాల్ ప్రశాంత్ రవి గణపతి బాబురావు నర్సింలు అంజయ్య బాలయ్య ఏసు రాజు చంద్రకళ శకుంతల ప్రవీణ్ కుమార్ శ్రీను రఘు సంజీవులు సంతోష్ తదితరులు ఉన్నారు.





# భూ సమస్యలపై సంప్రదించండి

## -తాసిల్దార్ సునీల్ కుమార్



అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా, బ్యూరో: తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా తాడేపల్లిగూడెం, యాగర్లపల్లి, కడకట్ల రెవిన్యూ గ్రామాలలో వ్యవసాయ భూమిని కలిగిన రైతులు భూమి విస్తీర్ణంలో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న యెడల వార్డ్ రెవిన్యూ అధికారిని సంప్రదించాలని తాడేపల్లిగూడెం తాసిల్దార్ సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అడంగల్ లో కానీ పట్టాదారు పాస్ పుస్తకాల్లో గాని పేర్లలో తప్పులు సరి చేయాలన్న మరణించిన పట్టాదారులను వెబ్ లాండ్ నుంచి తొలగించి వారి స్థానంలో అర్హులైన కుటుంబ సభ్యులను చేర్పించాలన్న భూమికి సంబంధించిన అన్ని హక్కు పత్రాలు ద స్తావేజుల నకలు, ఆధార్ కార్డు ,పాస్ బుక్ ,జిరాక్స్ పాస్పోర్ట్ సైజు ఫోటోలతో నాలుగు రోజుల్లో సంబంధిత విఆర్ఓ ను సంప్రదించాలని ఆయన చెప్పారు.

# విద్యుత్ తయారీ సంస్థలు గ్రీన్ హైడ్రోజన్ పై దృష్టి సారించాలి

అక్షర విజేత అమరావతి,
గ్లోబల్ వార్మింగ్ కారణంగా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాముఖ్యత పెరిగిందనీ, విద్యుత్ తయారీ సంస్థలు హరిత ఇంధనం తయారీ, నిల్వలపై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. నీరుకొండలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ స్థాయి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్-2025 జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన సీఎం చంద్రబాబునాయుడు సదస్సును ప్రారంభించి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేస్తోన్న నిపుణులనుద్దేశించి ప్రసంగించారు. వాతావరణాన్ని కలుషితం చేస్తున్న శిలాజ ఇందనాలకు ప్రత్యామ్నాయం గ్రీన్ హైడ్రోజన్ గా పేర్కొంటూ తక్కువ ఖర్చుతో హరిత ఇందనం తయారీ విరివిగా జరగాలని సూచించారు. ప్రధాన మంత్రి మోదీ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాజిల్ ఫ్యుయల్
ఎనర్జీని ఉత్పత్తి చేయాలనీ, లక్ష్యాలు నిర్దేశించిన నేపథ్యంలో విద్యుత్ తయారీ సంస్థలు, పరిశోధకులు, పెట్టుబడిదారులు గ్రీన్ హైడ్రోజన్ పై దృష్టి సారించాల్సి ఉందన్నారు. సోలార్, విండ్ పవర్లను కూడా పెంచాలని సూచిస్తూ.. గ్రీన్ హైడ్రోజన్ సదస్సును ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ స్వాగతోపన్యాసం చేస్తూ గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోదనలతో పాటు ఉత్పత్తికి ముందుకు వచ్చే పరిశ్రమలకు సాంకేతిక సహకారం అందించేందుకు ఎస్ఆర్ఎం వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. నీతి ఆయోగ్ మెంబర్ డాక్టర్ వీకే సారస్వత్ మాట్లాడుతూ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కేంద్రం లక్ష్యాలను నిర్దేశించి నిధుల కేటాయింపు జరిపిందన్నారు.. గ్రీన్ హైడ్రోజన్ తయారీ, నిల్వలకు దోహదపడే సంస్థలకు కేంద్రం వివిధ రూపాల్లో సహకారం అందిస్తుందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, హరిత ఇంధనం తయారీ విషయంలో మన దేశం అగ్రదేశాలతో పోటీ పడాల్సి ఉందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలని కోరారు. ఎస్ఆర్ఎం
యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారం యూనివర్శిటీలో ఇన్నోవేషన్ సెంటర్ను ప్రారంభించనున్నామనీ, భవిష్యత్లో హైడ్రోజన్ పవర్ ట్రైన్, కార్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు.

**అనంతరం ఎమ్న, జేకే ఎస్ హెచ్, హిమ్న**

కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుదుర్చుకున్న రెండు ఎంవోయూ పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబునాయుడు, రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ ఎండీ కమలాకర్ బాబులు పత్రాలను అందుకోగా ఆయా కంపెనీ. ప్రతినిధి గాల్ బాగిన్ ఎంవోయూ పత్రాలను స్వీకరించారు. మచిలీపట్నం కృష్ణపట్నంల మధ్య ఏర్పాటు చేయనున్న ఈ రెండు ప్రాజెక్టుల వల్ల 10 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా వేశారు.



సదస్సుకు ఆరగంట ముందు సీఎం చంద్రబాబునాయుడు వివిధ పరిశ్రమం మేనేజింగ్ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమై గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, అనుకూల పరిస్థితులు, అవసరమైన సహకారం పై చర్చించారు.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎస్ఆర్ఎం వర్సెటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. సీఎం చంద్రబాబు నీతి అయోగ్ మెంబర్ డాక్టర్ వీరే సారస్వతు. కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసానీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, సినర్జన్ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రణవ్ తంతి, సీఎస్ ఐఆర్ డైరెక్టర్ ఆశిష్ లేలే, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ భార్గవ్ తేజ, సట్ కలెక్టర్ సంజన తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్ల రాయుడు కొట్టు జనసేన నాయకుల ఆగ్రహం

## నీతి నిజాయితీకి చిరునామా బొలిశెట్టి

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: అవినీతి, దందాలతో వసూళ్ల రాయుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ నీతికి నిజాయితీకి చిరునామాగా ఉన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పై ఆరోపణ చేయడం హాస్యాస్పదంగా ఉందంటూ జనసేన నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో జనసేన నాయకులు పై బోయిన రఘు, పాలూరు వెంకటేశ్వరరావు, యంట్రపాటి రాజు, నీలపాల దినేష్ యాదవ్, మైలవరపు రాజేంద్రప్రసాద్, సోమ శంకర్రావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేస్తున్నారని అటువంటి వ్యక్తిపై దురుద్దేశపూర్వకంగా గత కొన్ని రోజులుగా మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపణ చేయడం సమంజసం కాదని ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైసీపీ పార్టీ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలతో చెప్పు దెబ్బలు తినే విషయాన్ని ముందుగా గ్రహించి గ్రామాలలోకి వెళ్లే ధైర్యం చేయలేకపోతున్నారని వారు ఎద్దేవా చేశారు.

గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకుండాలేకు తన స్వార్థానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం వ్యక్తి కొట్టు సత్యనారాయణ అని వారు ఆరోపించారు. రోడ్ల విస్తరణ పనులు,బ్రిడ్జి నిర్మాణాలు, సామాన్యుల గృహ నిర్మాణాలు వంటి అనేక పనులకు పర్సంటేజ్ లు తీసుకుంటూ అభివృద్ధిని కుంటూ పడేలా చేశారని అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వచ్చినప్పటి నుండి నేటి వరకు వెనుతిరిగి చూడకుండా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడే మనస్తత్వం ఉన్న బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. సొంత క్యాడర్ నాయకులను మోసం చేసిన ఘనత కొట్టు సత్యనారాయణకు దక్కుతుందని అన్నారు.గెలిచిన ఏడాదిలోనే.కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వ ఆదరణనతో కోట్లాది రూపాయలను వెచ్చించి రైల్వే అభివృద్ధి పనులు, క్రికెట్ స్టేడియం, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి అధునాతన ప్రయోజనాలను నియోజకవర్గ ప్రజలకు అందించిన ఘనత ఒక్క బొలిశెట్టి శ్రీనివాస్ కే దక్కుతుందన్నారు. జాతీయస్థాయిలో నియోజకవర్గాన్ని నిలిపే విధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే పనులకు ప్రజలు మద్దతు ఎన్నడు ఉంటుందని అటువంటి వారిపై కొట్టు




విమర్శలు చేయడం తగదని వారు అన్నారు. ఉన్నతమైన, విలువలు కలిగిన కుటుంబంలో యువ జనసేన నాయకులు బొలిశెట్టి రాజేష్ ఉన్నారని తండ్రి బాటలో సమాజ సేవ చేస్తూ, పేదవారి అవసరాలను తీరుస్తూ నియోజకవర్గ ప్రజల మన్నలను పొందే స్థాయికి అతి చిన్న వయసులో చేరుకున్న వ్యక్తి రాజేష్ అని అటువంటి వారిపై విమర్శలు చేస్తే జనసేన నాయకులు చేతులు కట్టుకుని కూర్చోరని హెచ్చరించారు.

## తుబాడులో పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య



అక్షర విజేత తూబాడు
నాదెండ్ల మండలం, తుబాడు గ్రామంలో విషాదం నెలకొంది. కొల్లి పార్వతి (24 ) అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త పోలు రాజు.గురువారం, జూలై 17, న ఉదయం తన ఇంట్లోనే పార్వతి పురుగుల మందు సేవించింది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతి

## సారా కేసుల్లో నిందితులు బైండోవర్



అక్షర విజేత, కుప్పం :
కుప్పం పట్టణంలోని సారా కేసుల్లో నిందితులుగా ఉన్న 16 మందిని బైండోవర్ చేసుకున్నట్లు కుప్పం ఎక్సైజ్ సీఐ నాగరాజు, ఎస్ఐ మోహన్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మోట్ల చేను, కొత్త చేను, గుండ్లమడుగు, సింగారపురం, సిద్ధపనూరు, బిక్కిలి గట్టు తదితర ప్రాంతాలకు చెందిన 16 మంది పాత నేరస్తులు ఇందులో ఉన్నారని తెలిపారు.
గురువారం వారిని ఎమ్మార్వో చిట్టిబాబు ఎదుట హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

## వార్డు బాటలో వలవల బాబ్జి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం పట్టణం 26వ వార్డు వార్ఫ్ రోడ్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాల్ని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, సబ్బి వీసు కృష్ణమోహన్, ఎస్ కే బాజీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, మునగపాటి పరుశురాం, కిలాడి సాయి, తిరుమల రావు పాల్గొన్నారు

# శ్రీ రాములవార్ల దేవస్థానం పునః నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ రూ.5 లక్షలు విరాళం

### -మంత్రి నారా లోకేష్ పంపించిన రూ. 5లక్షలను దేవస్థానం కమిటీకి అందజేసిన నాయకులు

### -మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన 20వ వార్డు ప్రజలు, కమిటీ సభ్యులు

అక్షర విజేత మంగళగిరి టౌన్:
మంగళగిరి 20వ వార్డు కుప్పురావు కాలనీలో పునః నిర్మిస్తున్న హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ రాములవార్ల దేవస్థానమునకు మంత్రి నారా లోకేష్ రూ. 5 లక్షల విరాళం అందజేశారు. మంత్రి నారా లోకేష్ పంపించిన రూ. 5 లక్షల విరాళాన్ని స్థానిక నాయకులు శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థానం పునః నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి నారా లోకేష్ కు 20 వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ శ్రీ రాములవార్ల కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, ఆ స్వామి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడు మంత్రి నారా లోకేష్‌కు ఉండాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక శక్తిని అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా దేవస్థానంకు విరాళం ఇవ్వడంతో పాటు అవసరమైన కొంత స్థలంను కూడా సమకూర్చడం జరిగిందన్నారు. శ్రీ రాములవార్ల దేవస్థానం నిర్మాణానికి ప్రజలు, భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో పాత్రులు కావాలని కోరారు. శ్రీ రాములవార్ల దేవస్థానం పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సభ్యులందరినీ ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నాయకులు వాసా పద్మ, తిరువీధుల సతీష్, జంజనం వెంకట సుబ్బారావు, దామర్ల బిక్షారావు, చిన్నం శ్రీనివాసరావు, గుంటి మోహన్, బత్తుల శ్రీను, జంజనం సాంబశివరావు, దేవస్థానం కమిటీ అధ్యక్షులు మునగాల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు



కొల్లి హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి బిట్రా దుర్గారావు, సహాయ కార్యదర్శి బట్టు మోహన్, సభ్యులు అడిగోపుల లక్ష్మీరామ్ కుమార్, జొన్నాదుల అశోక్, గోర్రె దుర్గారావు, కొల్లి సాయి, బోడ్డు గోవర్ధన్, దామర్ల వీరాస్వామి, ఇమ్మంది ఆదినారాయణ, దామర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆర్థిక సహకారంతో ఉండవల్లి జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ

**మంత్రి నారా లోకేష్ ఉండవల్లి ఎంపీయుపి స్కూల్ ని హై స్కూల్ గా అప్గ్రేడ్ చేయడం శుభపరిణామం**

**సంవత్సర కాలంలోనే విద్యారంగంలో సమూలమైన మార్పులు తెచ్చిన మంత్రి లోకేష్ -తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్**

అక్షర విజేత తాడేపల్లి:
ఐటీ %ఢ% ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆర్థిక సహకారంతో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి జడ్పీహెచ్ హైస్కూల్లోని ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు సుమారు 40 వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులు,పెన్సిల్లు, ఎరైజర్లు షాప్నర్లు,కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జంగాల వెంకటేష్ మాట్లాడుతూ ఉండవల్లి ఎంపియుపి స్కూల్ ని మంత్రి నారా లోకేష్ హై స్కూల్ గా అప్గ్రేడ్ చేయడం మంచి శుభ పరిణామం అని అన్నారు. రాబోయేరోజుల్లో ఏపీ విద్యావ్యవస్థను దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు.నిరుపేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు వీలుగా పాఠశాలలో మౌలిక సదుపాయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అప్గ్రేడ్ చేశారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం ఒక సంవత్సరంలోనే విద్యారంగంలో గణనీయమైన మార్పులు తెచ్చారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడుతున్నాయి అంటే అది
మంత్రి నారా లోకేష్ కృషి వల్లనే అని అన్నారు. హైస్కూల్లో ఆధునిక తరగతి గదులు, రక్షిత తాగునీటి సౌకర్యం, స్మార్ట్ బోర్డులు తదితర సౌకర్యాలన్నీ అందుబాటులోకి వచ్చాయని ఉపాధ్యాయ కొరత లేకుండా తగిన సంఖ్యలో టీచర్లను నియమించారని అన్నారు. విద్యార్థులు ఇప్పటినుంచే బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.
స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు జంగాల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ శాంతకుమారి, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, లింగం శెట్టి కిషోర్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర, జనసేన పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు సిగిరి శెట్టి రాజా రమేష్, వల్లభాపురం శంకర్, సంకూర్ ప్రశాంత్,కునపురెడ్డి రమేష్,గాదె శ్రీనివాసరావు, సనక బుచ్చిబాబు, గోపాలం కొండలరావు,లాం నరేష్, రాయపూడి కిరణ్,లీలా కృష్ణ, కమల నాభూడు,భార్గవ్, ఉదయ్, రాము, మౌనిక, సీతా,సింగం శెట్టి శ్రీనివాసరావు, శిముడు, తేజా,తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శుక్రవారం వైయస్సార్ సిపి మహిళా విభాగం నాయకురాలు విలేకరుల సమావేశం.నిర్వహించారు.

అక్షర విజేత మంగళగిరి:
మీడియాతో వారు మాట్లాడుతూ కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై తెదేపా నాయకులు కార్యకర్తలు దాడిని ఖండిస్తూ వారం రోజులు గడిచినా ఆమెకు న్యాయం జరగలేదని ముక్తకంఠంతో నినదించారు.వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చిలువూరు ఫిలోమినా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఒక జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా ఉండి పార్టీ కార్యక్రమాలకు హాజరు అవ్వటాన్ని కూడా అడ్డుకున్నారంటే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉన్నది అని ప్రశ్నించారు ఆమెను కార్లోనే నిర్బంధించి నానా రభస సృష్టించడం సమంజసం కాదు మహిళలను గౌరవిస్తానని చెప్పే చంద్రబాబు దాడికి గురైన ఉప్పాల హారిక కు ఇంతవరకు న్యాయం జరగలేదని తెలిపారు . మహిళల పట్ల దాడులను ఖండించాలని కోరారు. వైఎస్ఆర్సిపి మంగళగిరి పట్టణ అధ్యక్షురాలు సంకే సునిత మాట్లాడుతూ సాక్షాత్తు ఒక జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అందునా ఒక మహిళ పర్యటనను అడ్డుకొని మారనాయుధాలతో దాడి చేసి అసభ్య పదజాలంతో దూషిస్తే తను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించింది చంద్రబాబు నాయుడు మహిళలకు అండగా ఉంటానని వాఖ్యానించటం తప్ప అఘాత్యం జరుగుతుంటే మౌనంగా ఉన్నారు .కూటమి ప్రభుత్వం పాలనలో ఎన్నో అఘాత్యాలు జరిగినాయి వారిని శిక్షించడంలో ప్రభుత్వం విఫలం చెందినది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు గౌరవం ఇవ్వాలి స్వేచ్ఛ స్వతంత్రాలు ఉండాలి కానీ మాటలు చెప్పడమే తప్ప మహిళల పట్ల దాడి చేసిన వారికి శిక్షించిన ఘటనను ఇంతవరకు జరగలేదు. ఇటువంటి చర్యలను ఖండిస్తున్నామని ఆమె వివరించారు.గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి మాట్లాడుతూ మహిళల పట్ల దాడి సభ్య సమాజం తలదించుకునే ఘటనని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కే రక్షణ లేనప్పుడు సామాన్యులకు రక్షణ ఎక్కడ దొరుకుతుందని ఆమె వ్యాఖ్యానించారు తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవంలో వారికి ప్రయారిటీ ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు కూటమి ప్రభుత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలపై దాడులు పెరిగాయి అన్నారు లోకేష్ రెడ్ బుక్ అంటూ వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం దాడి చేయడమే పనిగా పెట్టుకోవడం సమంజసం కాదని వివరించారు . గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి మాట్లాడుతూ మహిళలు బయటకు వస్తే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి దాపురించిందని లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అంత హైలెట్ చేయాల్సిన అవసరం లేదని తెలియజేశారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళల పట్ల అన్యాయాలు జరుగుతున్నాయి అని పదేపదే ప్రశ్నించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు ప్రశ్నించట్లేదని అన్నారు .కూటమి ప్రభుత్వంలో దాడులు చేసిన వారికే పట్టం కడుతున్నారని బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు .




లితాడేపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు దర్శి విజయ జగన్ మోహన్ రెడ్డి కాలంలో మహిళలను మహారాణులాగా చూసుకున్నారని కూటమి ప్రభుత్వంలో మహిళలను కించపరచడం వారిపై భౌతికదాడులు చేయడం సమంజసం కాదని ,హోం మంత్రి అనిత మహిళైఉండి మహిళల పట్ల దాడులు జరుగుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించటం సరైన విధానం కాదని దాడులు చేసిన వారిని శిక్షించబడటకపోవటం బాధాకరమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండలం మహిళా అధ్యక్షురాలు పెండ్యాల సంసోనమ్మ, తాడేపల్లి మండల మహిళా అధ్యక్షురాలు గోరా నాగ స్రవంతి, మంగళగిరి పట్టణ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కలకోటి స్వరూపారాణి, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మ పద్మ, మంగళగిరి పట్టణ కార్యదర్శి గుంటి రాజ్యలక్ష్మి, మిట్ట నిర్మల మరియు తదితరులు పాల్గొన్నారు.

# విలీనం వద్దు... గ్రామ పంచాయితీలే ముద్దు

## -విలీన గ్రామాలపై మున్సిపల్ సమావేశంలో విస్తృత చర్చ

అక్షర విజేత చిలకలూరిపేట

మున్సిపాలిటిలో విలీన గ్రామాల అభివృద్ధి జరగటం లేదనే కారణంతోనే ఆయా గ్రామాల ప్రజలు గ్రామ పంచాయితీలుగా కొనసాగించాలని తీర్మానం చేశారని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి, ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించి, ప్రభుత్వం ఆమోదించిన తర్వాతే విలీనం ప్రక్రియ జరిగిందని ఆయన వివరించారు. దీనిలో కౌన్సిల్ పాత్ర కేవలం "ఎస్ ఆర్ నో" చెప్పడానికే పరిమితమైందని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వం మున్సిపాలిటీకి సమీపంలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ విలీనం చేసిందని, దానికి తామందరూ అంగీకరించామని చైర్మన్ తెలిపారు. ఎజెండాలోని రెండో అంశంగా చేర్చబడిన విలీన గ్రామాల ప్రజల వ్యతిరేకత దృష్ట్యా మున్సిపాలిటీ నుంచి బయటకు వెళ్లటానికి అంగీకారం తెలిపే అంశంపై సమావేశంలో విస్తృతమైన చర్చ కొనసాగింది.

**విలీనం వద్దు.. గ్రామ పంచాయితీలే ముద్దు...**

ఎజెండా చదవడం పూర్తి కాగానే ఈ అంశంపై గణపవరం గ్రామానికి వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చర్చను ప్రారంభించారు. గతంలో గ్రామాల విలీనం జరిగిందని, ఆ సమయంలో వార్డు కౌన్సిలర్లుగా తాము ఎన్నికయ్యామని, మొత్తం మూడు గ్రామాల నుంచి ఏడుగురు సభ్యులు ఉన్నారని ఆయన వివరించారు. అయితే, ఎవరో కోర్టులో పిటిషన్ వేసి, ఆ విలీనాన్ని మళ్ళీ ఆపాలని చెప్పిన దానికి మున్సిపాలిటీ తల వంచాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న విషయంపై మున్సిపాలిటీ తీర్మానం ఎలా చేస్తుందని ప్రశ్నించారు. గ్రామాల్లో నిధుల కొరత కారణంగా కనీస అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం,వీధిలైట్ల నిర్వహణ దుర్భరంగా మారిందని, సిబ్బందికి కూడా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మున్సిపాలిటీలో విలీనం అయితే పారిశుధ్యం మెరుగుపడుతుందని, అమృత్ పథకం లాంటి పథకాలతో తాగునీటి సమస్య తీరుతుందని వివరించారు. 80 శాతం మంది ప్రజలు తమను గెలిపించి విలీనానికి మద్దతు పలికారని ఇప్పుడు ఆ విలీనాన్ని రద్దు చేయాలని చెప్పడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు.

ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సమాధానం ఇస్తూ 2020లో బసవమల్లేరు, ఘనపురం గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయడానికి పంచాయతీరాజ్ శాఖ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు ప్రతిపాదనలు వచ్చాయని, ఈ పంచాయతీల ప్రెసిడెంట్లు తీర్మానం చేసి మున్సిపాలిటీలో కలవడానికి అంగీకరించిన తర్వాతనే, పంచాయతీలను డీ-నోటిఫై చేస్తూ, వాటిని మున్సిపల్ సంఘంలో విలీనం చేస్తూ జీవో జారీ చేయబడిందని తెలిపారు.అయితే, విలీనం జరిగిన తర్వాత, గ్రామ ప్రజలే కోర్టులో కేసు వేశారు. దీంతో 83 జీవోను కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ కారణంగా ఆ గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కాలేకపోయాయని వెల్లడించారు.

రాష్ట్రంలో సుమారు 24 మున్సిపాలిటీలలో విలీన గ్రామాల సమస్యల వల్ల ఎన్నికలు ఆగిపోయాయని, అయితే చిలకలూరిపేటలో ఈ సమస్య ఉన్నప్పటికీ ఎన్నికలు జరిగాయని కమిషనర్ వివరించారు.

ఈ సమస్యపై ఐదు సంవత్సరాల పాటు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అది అలాగే కొనసాగిందని ఆయన అన్నారు. ఇందువల్ల ఆయా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. టీడీపీ సభ్యుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల విలీనం వల్ల గ్రామాల అభివృద్ధి నిలిచిపోయిందని, అందువల్లే తిరిగి ఆయా గ్రామాల ప్రజలు విలీనాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారని వెల్లడించారు. ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్ రఫాని జోక్యం చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితుల్లో పరిశ్రమలన్నీ మూతబడటం వల్ల ఆదాయం తగ్గిందని, అందువల్ల పంచాయతీరాజ్ ద్వారా వాటిని అభివృద్ధి చేయాలనుకోవడం తప్పు అని షేక్ రఫాని ప్రశ్నించారు.

**ఆక్రమణల తొలగింపు కొన్ని ప్రాంతాలకే పరిమితమా?**

అక్రమణ తొలగింపు కొన్ని ప్రాంతాలకే పరిమితమా అని పదోవార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ప్రశ్నించారు. చేతివృత్తుల వారు అధికంగా ఉండే కేబీరోడ్డులో అక్రమణల పేరుతో హడావిడి చేసి తొలగించారని, మిగిలిన ప్రాంతాల్లో ఆక్రమణలు లేవా అని ప్రశ్నించారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ అక్రమణలు తొలగిస్తున్నా తిరిగి అదే ప్రాంతంలో అక్రమణలు కొనసాగుతున్నాయని, ఇందుకు నిర్దేశిత ప్రాంతం దాటి ఆక్రమణలు కొనసాగకుండా మార్కింగ్ రాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్ని ప్రాంతాలలో అక్రమణలు తొలగిస్తామని సమాధానం చెప్పారు.

వైసీపీ కౌన్సిలర్ కోట్యానాయక్ మాట్లాడుతూ కోర్టుకు కేటాయించిన ప్లేస్ గుంటగా ఉందని మంచి స్థలం సేకరించాలని కోరారు. కాలువల్లో సిల్టు తీయించాలని ఈ విషయంలో ఎమ్మెల్యే గారు విచారణ చేయాలని కోరారు అని కోటా నాయక్ తెలిపారు.

22వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ప్రమీల మాట్లాడుతూ, తమ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వీటిని



నియంత్రించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, సుమారు 370 కుక్కలకు స్టెరిలైజేషన్ (కుటుంబ నియంత్రణ) ఆపరేషన్లు పూర్తి చేశామని తెలిపారు. నిన్న కూడా 27 కుక్కలను తీసుకెళ్లారని, నాలుగు రోజులకోసారి కుక్కలను తీసుకెళ్తున్నారని చెప్పారు. అన్ని కుక్కలకు స్టెరిలైజేషన్ చేసి, వాటిని పూర్తిగా నియంత్రించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం చైర్మన్ ఎజెండాలోని అన్ని అంశాలు అమోదిస్తున్నట్లు తెలిపి సమావేశం ముగించారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

రేగోడ్)

రేగోడ్ మండల పరిధిలోని టి లింగం పల్లి గ్రామం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు పాటిల్ ఆదేశానుసారం రేగోడ్ మండలం టి. లింగంపల్లి గ్రామానికి చెందిన సారట్ల పద్మా భర్త అంజయ్య సిఎం రిలీఫ్ ఫౌండ్ 20,000/- మరియు సుల్తానోళ్ల మారుతి రావు కు సిఎం రిలీఫ్ ఫౌండ్ 45,000/రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ శివాజీ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆనందం, రేగోడ్ మండల మైనారిటీ అధ్యక్షుడు ఓసిం, తాజా మాజి వార్డు మెంబర్ గొల్ల రాములు,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు దావీదు, గ్రామ పెద్దలు గొల్ల మల్లయ్య, ఇనఫ్ దౌలత్ అలీ, కడజి గంగారం, కడల నర్సిలు, సుల్తానోళ్ల విలాస్ రావు,తాజుద్దీన్, కడజీ దత్తురావు,బుజ్జోల్ల సంగోండ, పల్వట్ల శ్యాంసుందర్,పట్లోల్ల సంతోష్ రావు, మాలిపట్లోల్ల అయ్యుబ్ , గొల్ల శివ కుమార్,దూదేకుల అబేద్, చాకలి బాగారాజు, బెగరి శ్రీకాంత్, గుంతడొడ్డి ప్రభాకర్,గొల్ల మల్లేశం, గొల్ల లింగొండ,సారట్ల వీరేశం, సుల్తానోల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలుపుమొక్కల నివారణకు గడ్డి మందు పిచికారీ చేసిన పంచాయతీ సిబ్బంది..

రాయికోడ్

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో ఏపుగా పెరిగిన కలుపుమొక్కల నివారణకు పంచాయతీ కార్యదర్శి శివశంకర్ ఆధ్వర్యంలో కరోబర్ సత్యయ్య పర్యవేక్షణలో శుక్రవారం పంచాయతీ సిబ్బంది ఊరువాడ అంతట తిరుగుతూ ట్రాక్టర్ ద్వారా గడ్డి మందును పిచికారీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇంటి చుట్టూ ఎలాంటి చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని నీటిని నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## సి ఆర్ ఆర్ ఫామ్ ల్యాండ్ యజమాన్యం మోసాలు అరికట్టాలి

నారాయణఖేడ్ )

సి ఆర్ ఆర్ ఫామ్ ల్యాండ్ యజమాన్యం మోసాలు అరికట్టాలి అని సిపిఎం పార్టీ నాయకులు రమేష్ గణపతి లు అన్నారు. నారాయణఖేడ్ నాగల్ గిద్ద%అ% మండలాల్లో సి ఆర్ ఆర్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో తక్కువ రేటుకు రైతుల నుండి భూమిలను సేకరించి అధిక లాభాల కోసం పర్మిషన్ లేకుండా ప్రభుత్వంకి ఆదాయం గండి కొడుతూ గుంటల లెక్క గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ల్యాండ్ ని అమ్ముతున్నారు అన్నారు. ప్రజలకు ఒక దగ్గర ల్యాండ్ చూయించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ చేస్తున్నారని దీంతో గుంట వారిగా భూమి తీసుకున్న బాధ్యతలు ఆ ల్యాండ్ ఎక్కడుందో తెలియకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా ప్రజలను అక్రమంగా మోసం చేస్తున్న సి ఆర్ ఆర్ ఫార్మ్ ల్యాండ్ యజమానంపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మోసాల నుండి ప్రజలకు భద్రతకల్పించి మోసపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నారాయణఖేడ్ )

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు లాటి తూటాలకు బలి అయ్యి స్వరాష్ట్రం సాధించాక గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను అందిస్తామని ప్రగల్భాలు పలికి విద్యావ్యవస్థను పూర్తిగా ప్రైవేటీకరణకు ప్రోత్సహించింది అన్నారు. అంతేకాకుండా గత 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా గత ప్రభుత్వ చేసిన పొరపాట్లు చేస్తూ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల విషయంలో ఏమాత్రం సిద్ధ వహించకపోవడం దారుణం అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసి విద్యార్థులని ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్య శాఖ మంత్రిని కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య,జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి అశోక్ ఇసాక్ సతీష్ ప్రతాప్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉప్పల్ లో 100 పడకల ఆసుపత్రి ఎక్కడ ప్రశ్నించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్:మేడ్చల్)

మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ చైర్మన్, ఎంపీ ఈటల రాజేందర్, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఉప్పల్ నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 100 పడకల ఆసుపత్రి అలాగే గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకి,స్థలం మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు చేయాలని,డబుల్ బెడ్ రూం లో లిఫ్ట్ లు పనిచేయడం లేదు అని ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న వారి మీద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, అడిషనల్ కలెక్టర్ అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పుల్కల్‌లో దంచి కొట్టిన వాన

## -: హర్షం వ్యక్తం చేస్తున్నారైతన్నలు

పుల్కల్ (ప్రతినిధి)

వర్షాకాలం మొదలై 50 రోజులు గడుస్తున్నప్పటికీ వర్షాలు కురవకపోవడంతో రైతులు సాగుచేసిన పలు రకాల పంటలు ఎండిపోయే దశకు వచ్చాయి దీంతో పలు గ్రామాల్లో రైతులు పలు దేవస్థానాల వద్ద వర్షాలు పడాలని ప్రత్యేక పూజలు చేశారు అయినా వర్షాలు కురవకపోవడంతో రైతులు పంట సాగు కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంటలు సాగు చేశారు తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతులు తలలు పట్టుకున్నారు ఒక్కసారిగా వరుణుడు కరుణించడంతో శుక్రవారం నాడు సాయంత్రం మూడు గంటల నుండి కురుస్తున్న భారీ వర్షానికి పంట చేలు వరి పంట పొలాలు ఎక్కడ చూసినా నీటితో కళకళలాడాయి దీంతో పలు గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇలాగే ఈ సంవత్సరం సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పచ్చని పంటలతో కళకళలాడాలని రైతులు అంటున్నారు రైతులు తమ పంట పొలాల్లో చేలల్లో పనులలో నిమగ్నమయ్యారు ప్రతి రైతు ఇంట్లో పలు రకాల ధాన్యం రాశులు నిండాలని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు



# మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరగాలి:

## -పి ప్రావిణ్యా జిల్లా కలెక్టర్



సంగారెడ్డి)
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మున్సిపాలిటీల, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష జరిపారు.జిల్లాలో వంద రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా గత జూన్ నుండి చేపట్టిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ జోన్లు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్లు అన్ని వార్డులలో శానిటేషన్ ప్రణాళికల ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు . పట్టణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బంది అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ స్వచ్ఛ ఆటోల్లో ప్రతిరోజు వార్డుల్లో తిరిగి చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరిగి సమస్యలు పరిష్కరించాలన్నారు. వనమహోత్సవం ప్రకారం అన్ని మున్సిపాలిటీలలో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీలలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు,డ్రైనేజీలను గుర్తించాలని డ్రైనేజీల్లో మీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పాత భవనాల ముందుగా గుర్తించాలన్నారు.
ఆ భవనాలు నుండి ప్రజలను కాలి చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.మున్సిపాలిటీలలో, హెచ్ఎండిఏ లలో ఉన్న అన్ని పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్లు సూచించారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో 100% ప్రాపర్టీ టాక్స్ రికవరీ చేయాలని తక్కువగా ఉన్న వార్డులలో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని సూచించారు ఇంటింటికి తిరిగి వర్షాకాలంలో వ్యాధులు బారిన పడకుండా ప్రజలకు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.దోమల అర్వాలు అభివృద్ధి చెందకుండా ఉండేందుకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. వన మహోత్సవం యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని మున్సిపాలిటీలలో మొక్కలు నాటడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు.



# అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

## -కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించిన సిఐ అనిల్ కుమార్



ఆందోల్)
ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేస్తామని జోగిపేట పట్టణ సీఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. గురువారం నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు వాహనాలను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ అనిల్ కుమార్ అన్నారు. దుర్గాప్రసాద్, దుర్గయ్య, శంకర్ లకు సంబంధించిన %ూ 15ఖఋ1296,ూ 08ఖఋ3299, ూ 07ఖ+ 7591,ూ 15ఖఋ% 2602 నంబరు గల నాలుగు టిప్పర్లు జోగిపేట సమీపంలో అక్రమంగా మట్టిని తరలించడంతో ఇట్టి వాహనాలను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అట్టి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అధైర్య పాడదొద్దు

## - అండగా ఉంటాం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు




జహీరాబాద్)
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అధైర్య పాడదొద్దు అండగా ఉంటాం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు తెలిపారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో జహీరాబాద్ పట్టణంలోని హొతికే వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 36 కోట్ల వ్యయంతో 660 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించడం జరిగింది.. రాజకీయాలకతీతంగా అధికారులు లాటరీ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది ..2023 సంవత్సరం అక్టోబర్ 7 అప్పటి జిల్లా మంత్రివర్యులు హరీష్ రావు, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు తో కలిసి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.రెండు సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇప్పటికీ అధికారులు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పలేరు... ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామారవి కిరణ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్లను లబ్ధిదారులకు అందజేయడంలో ప్రస్తుత ప్రభుత్వ అధికారుల అలసత్వం తగదని అన్నారు... గతంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందించిన కూడా తిరిగి అధికారులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు అని అన్నారు.. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను అప్పజెప్పాలని లేనియెడల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు... కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్,పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,సినియర్ నాయకులు తులసి, పూరషోత్తం రెడ్డి, నర్సింహా రెడ్డి,అలీ, గణేష్, నరేష్ రెడ్డి, దీపక్ అప్పి, ప్రవీణ్ మెస్సి తదితరులు పాల్గొన్నారు.....

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

## - పోలీస్ పటేల్ శ్రీధర్ పటేల్



నాగల్ గిద్ద)
నాగల్ గిద్ద మండల పరిధిలోని గోప్య నాయక్ తండాకు చెందిన రాథోడ్ లక్ష్మీ బాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 18,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు శేరి దామర్ గిద్ధ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పోలీస్ పటేల్ శ్రీధర్ పటేల్, డిడిసి బ్యాంక్ డైరక్టర్ మారుతి,మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశు రాం, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్ సాయిలు, తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన.

# రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డైరెక్టర్ తటవర్తి వాసు...

కావలి,
ఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములకి రాజధాని అమరావతిలో సమున్నత గౌరవం కల్పిస్తూ సీఎం చంద్రబాబు సారధ్యంలోని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది. సీఆర్డీఏ పరిధిలో వారి పేరిట 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించి అందులో స్మారక భవనంతోపాటు భావితరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచేలా తీర్చిదిద్దాలని నిర్ణయంచి సంబంధిత పత్రాలను మంత్రి పొంగూరు నారాయణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ కు అందజేశారు. ప్రభుత్వ నిర్ణయంపై ఆర్యవైశ్యలలో హర్షాతిరేకాలు వ్యక్తం ఔతున్నాయి. ఇందుకు సంబంధించి కావలి ఆర్యవైశ్య నేతలు స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు రాష్టంలో సీఎం చంద్రబాబు, కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆర్యవైశ్యులకు ఎంతో అండగా ఉంటూ,సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక విలువ ఇస్తూ తమ సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా నిర్వహించడం తమ హృదయవీణను మీటిందన్నారు. త్యాగమూర్తి పొట్టి శ్రీరాముల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేశ్రీ కావ్య కృష్ణారెడ్డి తమపై మాతృ ప్రేమ చూపుతూ తమ పురోభివృద్ధికి కృషి చేస్తున్నారని, అన్ని వర్గాలను అదే దృష్టితో ఆదరిస్తున్నారని అన్నారు. కృతజ్ఞతగా భవిష్యత్తులో ఆర్యవైశ్య సమాజం వారి వెంట ఉండి అన్ని విధాలా బాసటగా ఉంటామనీ తెలిపారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన డూండీ రాకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.



# బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నాగల్ గిద్ద)
నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల గడి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల పండగ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, మూడ రామకృష్ణ, మాజీ సర్పంచ్ సాయిలు, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, యువత అధ్యక్షుడు మచ్చేందర్,నాయకులు మచ్చేందర్, బిఆర్ఎస్ పార్టీ శేరి దామర్ గిద్ధ గ్రామ అధ్యక్షుడు పోలీస్ పటేల్ శ్రీధర్ పటేల్, కాలనీ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.



# పలకలు రాత పుస్తకాలు పంపిణీ లక్ష్మీ శ్రీదేవికి సన్మానం




గుడ్లూరు , తి: చేవూరు పాఠశాల నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న లక్ష్మీ శ్రీదేవి తన పుట్టినరోజు సందర్భంగా తెట్టు గ్రామంలోని యానాధి కాలనీలో గల పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలకలు,రాత పుస్తకాలు , పెన్నులు పెన్సిళ్లు బలపాలు, స్వీట్స్ బిస్కెట్స్ అందించడం జరిగింది. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. తదుపరి ఎస్ ఎల్ శ్రీదేవి మేడంని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతిస్వామి, సహోపాధ్యాయులు కె హరి నారాయణ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ పద్మ ఘనంగా సన్మానించారు. విద్యార్థులు మేడంకి శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలియపరిచారు.

# అధికారులు గ్రౌండ్ లెవెల్‌కి వెళ్లి సమన్వయంతో పనిచేయాలి

- ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి- ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిశీలించాలి

- గుడ్లూరు మండలం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి









గుడ్లూరు,
మండలంలోని అధికారులు అందరూ గ్రౌండ్ లెవెల్ కి వెళ్లి సమన్వయంతో పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.మండల కేంద్రమైన గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య
సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకొనివెళ్తున్నదని తెలియచేశారు.గుడ్లూరు మండలంలో ప్రజల ఇచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కారం చేయాలని, ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు తెలియజేశారు.
ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులకు అందించే విధముగా అధికారులు పనిచేయాలని సూచించారు.రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ %ɑ% కమ్యూనికేషన్స్ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో సాంకేతికత ద్వారా పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేందుకు చేస్తున్న కృషిచేస్తున్నారని తెలిపారు.ప్రతి గ్రామములో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ముఖ్యముగా త్రాగు నీరు, పారిశుధ్య , వీధి దీపాలు నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు..ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి అధికారులు మరియు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మరియు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు..
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ గనిపినేని వరలక్ష్మి, ఎంపీటీసీలు చెన్నారెడ్డి వరలక్ష్మి,,గోచిపాతల స్రవంతి, సర్పంచులు పాటి వెంకటేశ్వర్లు,పాలకీర్తి శంకర్, వై.శ్రీనివాసులు,డేవిడ్, చిత్తారి హైమావతి, పొంతగాని అనిత, శివపార్వతి,అధికారులు రవికుమార్, జ్యోతి, గోవర్ధన్, సాయి ప్రియాంక,రమ్య, నాగలక్ష్మి, కామేశ్వరి, అనురాధ,సుమతి, గౌస్ బాషా,మూర్తి, దేవ కుమారి, రాజశేఖర్, రత్నాకర్,శ్రీనివాసులు, కొండలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి మొగళ్లూరులో విషాదం..



వెలిగండ్ల,
మండల పరిధిలోని మొగల్లూరు గ్రామానికి చెందిన పోకూరి శివ కూలి పనుల నిమిత్తం చెన్నైలో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు. ప్రమాదవశాత్తు గురువారం మొదటి అంతస్తు భవనం నుండి, రెండవ అంతస్థ భవనం పైకి ఇనుపచువ్వలను తీసుకొని వెళుతుండగా ప్రక్కనే ఉన్న విద్యుత్ వైర్లను తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగినది. మృతదేహాన్ని పోస్టుమార్టం తదుపరి మొగల్లూరు గ్రామానికి చెన్నై నుంచి తీసుకొస్తున్నట్లు బంధు వర్గాలు తెలిపారు.

# డివిఎంపి కమిటీ సభ్యునిగా వీరభద్రాచారి నియామకం



ఒంగోలు,
ప్రకాశం జిల్లా వనం మనం కమిటీ సభ్యుడు గా వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి నియమి తులు అయ్యారు.ఈ మేరకు జిల్లా అటవీ అధికారి కె.రాజశేఖరరావు ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన,జిల్లా అన్ని శాఖల అధికారులు సభ్యులుగా ఉండే ఈ కమిటీలో పర్యావరణ పరిరక్షణ సంస్థ (%చీ+ూ%)కోటాలో వీరభద్రాచారి నియామకం జరిగింది.ఈ సందర్భంగా వీరభద్రాచారి మాట్లాడుతూ నా పై విశ్వాసం ఉంచి జిల్లా వనం మనం కమిటీ సభ్యుడు గా నియమించిన కలెక్టర్ గారికి,అటవీ అధికారి కి ఈ నియామకానికి సహకరించి,సిఫారసు చేసిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న కాలంలో జిల్లా మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి,గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మరియు జిల్లాలోని ఎమ్మెల్యేల సహకారంతో వనం మనం కార్యక్రమం విజయవంతం నకు కృషి చేసి గ్రీన్ ఒంగోలు, గ్రీన్ ప్రకాశం ఆవిష్కరణకు కృషి చేస్తానని వీరభద్రాచారి అన్నారు.

# లిసియం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి



తర్లుపాడు
తర్లుపాడు మండలం లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు,గ్రామానికి విచ్చేసిన కందుల వసంత లక్ష్మీకి మహిళలు పూల మాలతో శాలువతో సత్కరించారు అనంతరం తర్లుపాడు గ్రామం కు చెందిన కొలగట్ల కోటిరెడ్డి, చెన్నారెడ్డి పల్లి గ్రామం కు చెందిన కోటపాటి లోకేష్ రెడ్డి, బుడ్డపల్లి గ్రామానికి చెందిన బండారు లక్ష్మి,మేకలవారిపల్లి గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు, కలుజువ్వాలపాడు గ్రామానికి సిరిపురపు కోటయ్య కు ఇంటి వద్దకు వెళ్లి వారికి ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి అందజేశారు,లబ్ది దారులు కందుల కుటుంబానికి కూటమి ప్రభుత్వమునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామం లోని మహిళల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సి సి రోడ్లు ప్రతి గ్రామం లో వేస్తామని అన్నారు, వచ్చిన సంవత్సరం లో కొంత మేర సిసి రోడ్లు నిర్మాణం జరిగాయని వేయాల్సిన వాటికి మంజూరు వచ్చిన వెంటనే రోడ్లు వేస్తామని అన్నారు, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేల చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో తర్లుపాడు టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ ఖాసీం వలి,స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి, గోసు వెంకటేశ్వర్లు,మేకల వెంకట్, వెన్నా వెంకటరెడ్డి, కుందురు కాసిరెడ్డి మంగళకుంట టిడిపి నాయకులు నంబుల లక్ష్మయ్య బుడ్డపల్లి టిడిపి నాయకులు నంద్యాల కాసయ్య, చెన్నారెడ్డి పల్లి టిడిపి నాయకులు అరికట్ల వెంకటేశ్వరరెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి, కలుజువ్వాలపాడు టిడిపి నాయకులు మేకల అచ్చిరెడ్డి, మేకల నాగార్జున, కూనపులి మహేష్, టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# 12 వ వార్డ్ లో తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమం



కావలి,
శుక్రవారం రోజు కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి ఆదేశానుసారం మేరకు 12 వ వార్డ్ లో డోర్ టు డోర్ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ తీరివిధి ప్రసాద్, కో ఇంచార్జ్ వల్లేరి వేంకట కిరణ్ కుమార్ ,వార్డ్ ఇంచార్జ్ దావులూరి దేవ కుమార్ 101,102,103 కన్వీనర్స్ పొట్లూరి శ్రీనివాసులు ,మందా రంగవల్లి ,యూనిట్ కన్వీనర్ ఇనగంటి అనిల్ బాబు , బొల్లా వేణు , పరుసు సృజన, చేవూరు రఘు రామ్ , కుసుమాల వంశీ కత్తి అజయ్ ,మేక అభిషక్ ,సంతోష్ ఎండ్లూరి ప్రవీణ్ తదితరులు పాల్గొని వార్డ్ లో ప్రజలకు కరపత్రాలు పంచి వార్డ్ లో సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన "అలేఖ్య"ను సత్కరించిన "వాసవి క్లబ్ సెవెన్ లైన్స్



కావలి ,
మార్కెట్ కమిటీ చైర్మన్ గా పోతుగంటిఅలేఖ్య నియమితులైన సందర్భంగా కావలి వాసవి సేవన్ లయన్స్ మిత్ర బృందం ఆమెను కలిసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. మా ఆర్యవైశ్య ముద్దుబిడ్డకు అగ్రతాంబూళం ఇచ్చిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఔదార్యంకు మా ఆర్యవైశ్యలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలుఅని గాధం శెట్టి వేణుగోపాల్ తెలిపారు.గురువారంరాత్రి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ ప్రకటన వెలువడగానే కావలి ఆర్యవైశ్య నాయకులు,కార్యకర్తల్లో ఆనందోత్సహాలు ఎగిసిపడ్డాయిఈ ప్రకటన వెలువడగానే ఆలేఖ్య దంపతులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలసి ప్రత్యేకంగా శాలువ కప్పి కృతజ్ఞతలు తెలిపారు.ఆమె గతంలో కావలి పురపాలక సంఘానికి చైర్ పర్సన్ గా కూడా వ్యవహరించారు. ఆమె తండ్రి, దివంగత గ్రంధి యానాదిశెట్టి పురపాలక, మార్కెట్ కమిటీలకు చైర్మన్ గా పనిచేశారు.ఆర్యవైశ్య లకు సముచిత స్థానం కల్పిస్తున్న అభివృద్ధి ప్రదాత కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి రుణపడి ఉంటారని గాధంవేణుగోపాల్ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవిసెవెన్ లయన్స్ మిత్రబృందం సభ్యులు గాదంశెట్టి వేణుగోపాల్,డా.పాదర్తి నాగరాజు ,పేరూరు శంకర్, శేగురంగం, సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీనివాసులు, ఏల్చూరు రవి, పెసల పవన్, ఇడుముక్కల శ్రీధర్, పోత్తూరు సురేంద్ర కోట ప్రసాద్,చెన్న ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# కూటమి పాలన సమపాళ్ళలో సంక్షేమం, అభివృద్ధి.

-కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ఆలమూరు, కూటమి ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి, సంతోషం కనబడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆలమూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి ఆరా తీశారు. ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాయన్నారు. సమస్యలు ఏమన్నా ఉంటే తెలియజేయాలని కోరారు. తల్లికి వందనం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు పట్ల మహిళలు ఎమ్మెల్యే బండారు వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే బండారు వారితో అన్నారు. సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సైతం వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం

**- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

ఆలమూరు, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలతోనే సమాజంలో విజ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 6 లక్షలు, గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులు రూ. 4లక్షలతో మొత్తం రూ.10 లక్షలతో ఆలమూరు శాఖా గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన పై అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉన్న పుస్తక భాండాగారాన్ని పరిశీలించారు. పుస్తకాలను పరిశీలిస్తూ కొంతసేపు ఆహ్లాదంగా గడిపారు. ఆలమూరు గ్రామం ఎందరో కవులు, రచయితలకు ఆలవాలమన్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాల గురించి గ్రంథాలయాధికారి నమశ్శివాయని ఆరా తీశారు. ఇంకా ఏమేమి కాంపిటీటివ్ పుస్తకాలు కావాలనుకుంటున్నారో పాఠకులను అడిగి తెలుసుకున్నారు.
యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ ఎం లావణ్య కుమార్ రాజా, ఈదల సత్తిబాబు, రామానుజుల శేషయ్య, ఈదల నల్ల బాబు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, అయినివల్లి సత్తిబాబు, భవిరిశెట్టి రాంబాబు, దండంగి మమత, కేత రాంబాబు, ఎంపీడీవో ఏ రాజు, పలువురు కూటమి నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు





# కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించండి

## - కావలి జడ్పీ పాఠశాల సమీపంలోని పేదలకు పట్టాలు అందజేయండి

## - జడ్పీ సమావేశంలో పలు సమస్యలు లేవనెత్తిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి,
275 మంది విద్యార్థినులు ఉన్న కావలి కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరు కాగా, శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి,కాకర్ల సురేష్,నెలవల విజయశ్రీ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి,జిల్లా కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన హాజరయ్యారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ బాలచెన్నయ్య కు సంతాపంతో ప్రారంభమైన సభ రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా, తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడంతో సభ ముగిసింది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన మండల స్థాయి వివరాలను పొందుపరచకపోవడం భావ్యం కాదన్నారు. అదేవిధంగా కావలి జడ్పీ ఉన్నత పాఠశాలకి చెందిన 9 ఎకరాల భూమిలో 2 ఎకరాల్లో 174 పేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంటి పట్టాలు లేవని సభ దృష్టికి తేగా, భూబదలాయింపుకు సంబంధించి వెంటనే చర్యలుతీసుకోవాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త విద్యుత్ మీటర్లు బిగించినందువల్ల కరెంట్ బిల్లులు పెరిగాయని



ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రామాల్లో సైతం త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యుత్ లైన్లను పెరుగుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాకాంబరి అవతారంలో రావులమ్మ అమ్మవారు.

## -కూరగాయలతో అమ్మవారికి అలంకరణ.



ఆలమూరు, : ఆలమూరు మండలం సందిపూడిలో కొలువైయున్న గ్రామ దేవత రావులమ్మ అమ్మవారికిని గ్రామస్తుల సహాయ సహకారాలతో కూరగాయల అలంకరణ చేసి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు 60 కేజీల కూరగాయలను సమకూర్చి గ్రామస్తుల సహాయ సహకారాలతో విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని ప్రతి గ్రామదేవతలు ఆయా గ్రామాలలో గ్రామ పర్యటన చేస్తూ ఉంటుందని ప్రగాఢ విశ్వాసంతో ఎటువంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా అమ్మవారి శాంతి శ్వరూపినిగా ఉండేందుకు భక్తులు అమ్మవారికి శాఖంబరిగా చల్లని తల్లిగా కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రజలకు సుఖశాంతులకు కలగజేయాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదలను స్వీకరించారు.

# అభినందనలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

గుడ్లూరు,
ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకుంటూ మన రాష్ట్ర ప్రభుత్వం మన రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం మరియు 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు కావలసిన స్థలాన్ని సుమారుగా 6 ఎకరాల భూమిని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు కూటమి ప్రభుత్వం అధికారికంగా స్థలాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు కేటాయించడం జరిగింది. సోమవారం నాడు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ట్రస్ట్ అధ్యక్షుడు దుండి రాకేష్ కు భూమి పత్రాలను అందించడం జరిగింది. ఇది చాలా సంతోషించదగిన విషయము

అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ గుడ్లూరు మండల కేంద్రంలో గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.



58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియచేసేరు. అలాగే త్వరగా ఈ విగ్రహ నిర్మాణం కూడా పూర్తి జరగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి ,ఉపాధ్యక్షుడు ఎయిర్టెల్ చిన్న, గుడ్లూరుమండల బిజెపి అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు , మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జి పువ్వాడి వేణుగోపాల్, చిత్తారి మల్లికార్జున, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉన్న వెంకటేశ్వర్లు, సర్పంచి పాలకీర్తి శంకర్, జన సైనికుడు సన్నిశెట్టి గిరి బాబు మరియు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తటవర్తి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రతిభావంతులైన విద్యార్ధులకు గౌరవ సత్కారాలు





కావలి,
కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆలయ ప్రాంగణంలో విద్యారంగంలో ప్రతిభ చాటిన ఆర్యవైశ్య విద్యార్ధులు సి ఏ,ఐ ఐ టి సత్తా చాటిన ముక్కాల మొహిత్, సోమిశెట్టి సాకేత్,అమర యశస్విని లను దుష్యాలువలతో సత్కరించి,వేంకటేశ్వర స్వామి ప్రతిమ ను,పెన్ బాక్స్ ను బహుకరించి ఆర్యవైశ్య విద్యార్థులను గౌరవించడం జరిగింది,....ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు,విద్యార్ధుల తల్లిదండ్రులు, బంధువులు, సేవన్ లయన్ సభ్యులు,పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# గొట్టిపాటి హరికృష్ణ ఆధ్వర్యంలో కందుకూరు ప్రభుత్వాసుపత్రికి 60 వేలు విలువచేసే సామగ్రి అందించిన ఉన్నం నిషికల్ చౌదరి

కందుకూరు,
కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వచ్చే రోగుల అవసరాల నిమిత్తం గొట్టిపాటి హరికృష్ణ సూచనతో తన తండ్రి జ్ఞాపకార్థం ఉన్నం నిషికల్ చౌదరి 60,000 విలువచేసే నాలుగు వీల్ చైర్లు, రెండు స్ట్రక్చర్లు,14 సెలైన్స్ స్టాండ్లతో పాటు నాలుగు బీపీ ఆపరేటర్లు విరాళంగా హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ శకుంతలదేవికి అందించారు. ఈ సందర్భంగా దాత నిషికల్ చౌదరి మాట్లాడుతూ నా తండ్రి ఉన్నం శ్రీనివాసులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. తన తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరాల నిమిత్తం ఈ వైద్య సామాగ్రిని మా అన్నయ్య గొట్టిపాటి హరికృష్ణ సూచన మేరకు విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ సూపర్డెంట్ శకుంతలా మాట్లాడుతూ హాస్పిటల్ వచ్చే రోగుల అవసరాలు




నిమిత్తం మంచి మనసుతో తన తండ్రి జ్ఞాపకార్థం విరాళం ఇచ్చిన ఉన్నం నిషికల్ చౌదరికి దానికి సహకరించిన గోట్టిపాటి హరికృష్ణకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సూపర్డెంట్ వెంకట్ రెడ్డి , నర్సింగ్ సూపర్డెంట్ వెంకట్ నరసమ్మ, హాస్పిటల్ సిబ్బంది సుజాత, రాజేష్ చిట్టిబాబు ప్రమీల చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# "వాసవి సెవెన్ లయన్స్" వారి ఆధ్వర్యంలో నడింపల్లి పాఠశాల లో విద్యా ఉపకరణాల పంపిణీ



కావలి,
కావలి మండలంలోని నడింపల్లి ప్రాథమిక పాఠశాలలో "వాసవి సెవెన్ లయన్స్"కావలి వారి ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులు కు పలకలు,నోటు పుస్తకాలు, బలపాలు,పెన్సిల్స్, జామెట్రీ బాక్సులు మరియు తిను బండారాలు, బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాదంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులుకు అనేక సౌకర్యాలు కల్పిస్తుంది అని , అందరూ ప్రభుత్వ పాఠశాలలులో చేరాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానంకృష్ణ, మధుసూదన రావు, సెవెన్ లయన్స్ సభ్యులుడా.పాదర్తి నాగరాజు, పెసలపవన్, సువర్ణహోమ్ నీడ్స్ శ్రీనివాసులు,పేరూరు శంకర్,పెట్టుగాని రమేష్,రాజా సుబ్బారావు,శేగు రంగం,ఇడిముక్కల శ్రీధర్, మరియు గ్రామ టీడీపీ నాయకులు పి. వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దూదేకుల పెద్ద మస్తాన్



తర్లుపాడు
తర్లుపాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు,కేతగుడిపి సర్పంచ్ శ్రీ పెద్ద మస్తాన్ ను పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు నియమించారు. ఈ సందర్భంగా గౌరవ మాజీ శాసనసభ్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ అన్నా రాంబాబు గారిని,మాజీ శాసనసభ్యులు,జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు శ్రీ జంకె వెంకట రెడ్డి గారిని,సీనియర్ రాజకీయ నాయకులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ కేపి కొండారెడ్డి గారిని కలసి ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు శ్రీ వైవీ సుబ్బారెడ్డి గారికి,జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు శ్రీ బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారికి,పార్లమెంట్ పరిశీలకులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి,జిల్లా పార్టీ ఇన్చార్జి కారుమూరి నాగేశ్వర రావు గారికి పెద్ద మస్తాన్ ధన్య వాదములు తెలిపారు..

# ఒవైసీ కళాశాలపై పదేపదే ప్రశ్నిస్తున్నారు

## : హైడ్రా కమిషనర్ రంగనాథ్-హైడ్రాకు ఏ కళాశాల అయినా ఒక్కటేనన్న రంగనాథ్

## -హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆవేదన

## -సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదన్న రంగనాథ్

ఒవైసీ కళాశాలల విషయంలో పదేపదే తమను ప్రశ్నిస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఏ కళాశాల అయినా ఒకటేనని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మానవహారం నిర్వహించారు. నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఒవైసీ కాలేజీల విషయంలో తమ నిర్ణయాన్ని చాలా స్పష్టంగా చెప్పామని, హైడ్రా సామాజిక కోణంలోనే పని చేస్తుందని అన్నారు. ఒవైసీ కళాశాలలను 2015-16లో నిర్మించారని, కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదని, నగరంలో 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ కాలేదని ఆయన అన్నారు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ జారీ చేశారని, 540 చెరువులకు పదేళ్ల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారని రంగనాథ్ వివరించారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రక్రియలో ఉన్న సమయంలో ఎవరికి తోచింది వారు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అనధికారిక నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు.
ఒవైసీ కళాశాలపైనే ఎందుకు అంత ఆసక్తి అని ఆయన ప్రశ్నించారు. హైడ్రాకు ఏ వర్గం కళాశాల అయినా ఒకటే అని స్పష్టం చేశారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆక్రమణల వెనుక చాలామంది పెద్దలు ఉన్నారని, వాళ్లు తప్పించుకోవడానికి పేదలను ముందుకు తీసుకువస్తున్నారని చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలు పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు

# గుడ్లూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.



గుడ్లూరు,
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం గుడ్లూరు గ్రామ పంచాయతీ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు ,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, యూనిట్ ఇన్చార్జిలు పువ్వాడి వేణుగోపాల్, రాఘవులు, టిడిపి నాయకులు జాజుల శ్రీనివాసులు, కందుల నాగరాజు, వినోద్,పోలయ్య తదితరులు పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

